https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279



# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 174 జీలు : 4 వెల: రూ : 2 శుక్రవారం, 30 ఆగస్టు 2024

## దేశంలోనే మొట్టమొదటి మంకీపాక్స్ ఆర్టీపీసీఆర్ కిట్

విశాఖపట్నం (29 ఆగస్టు, 2024): మంకీపాక్స్ వ్యాధి నిర్ధారణ కోసం పూర్తి స్వదేశీయంగా విశాఖ మెడ్ టెక్ జోన్ లో ఆర్టీపీసీఆర్ కిట్ రూపొందించారు. దీన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గురువారంనాడు ఆవిష్కరించారు. మంకీపాక్స్ వ్యాధి నిర్ధారణకు ఆర్టీపీసీఆర్ కిట్‌ను ఏపీలో అభివృద్ధి చేయడం అభినందనీయని చంద్రబాబు నాయుడు కొనియాడారు. సచివాలయంలో మొట్టమొదటి ఆర్టీపీసీఆర్ కిట్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. విశాఖ మెడ్ టెక్ జోన్ సీఈఓ జితేంద్ర శర్మ, జోన్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీపీసీఆర్ కిట్ ను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కిట్ ను తక్కువ ధరతో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మెడ్ టెక్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి తెలిపారు. మెడ్ టెక్ జోన్ భాగస్వామి ట్రాన్సాసియా డయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎర్బామ్‌డెక్స్ మంకీపాక్స్ ఆర్టీ–పీసీఆర్ కిట్ పేరిట ఈ కిట్ రూపకల్పన చేసినట్లు సీఈఓ జితేంద్ర శర్మ సీఎంకు వివరించారు. ఈ కిట్ తయారీకి ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ అర్గనైజేషన్ నుంచి అత్యవసర అంగీకారం లభించిందని తెలిపారు. మంకీపాక్స్ నిర్ధారణకు దేశీయంగా మొదటి ఆర్టీపీసీఆర్ కిట్ ను రూపొందించిన మెడ్ టెక్ జోన్ ప్రతినిధులను సీఎం చంద్రబాబు అభినందించారు.



## ప్రధాని మోదీని ఆహ్వానించిన పాకిస్థాన్




అగ్రనేత న్యూస్ : షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ మీటింగ్‌కు ప్రధాని మోదీని పాకిస్థాన్ ఆహ్వానించింది. అక్టోబర్‌లో ఈ సమావేశాలు జరగనున్నాయి. పాకిస్థాన్ విదేశాంగ శాఖ కార్యాలయం ఇవాళ ఈ విషయాన్ని ప్రకటించింది. ప్రెస్ బ్రీఫింగ్ సంద్భంగా విదేశాంగ ప్రతినిధి ముంజాత్ జహ్రా బలోచ్ ఈ విషయాన్ని తెలిపారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో జరగనున్న సమావేశాలకు హాజరుకావాలని మోదీతో పాటు ఇతర దేశాధినేతలకు ఆహ్వానం పంపినట్లు చెప్పారు. ఇప్పటికే కొన్ని దేశాలు కన్ఫర్మ్ చేశాయని, ఇండియా గురించి త్వరలో వెల్లడిస్తామని ఆమె అన్నారు. భారత్‌తో నేరుగా ద్వైపాక్షిక పాకిస్థాన్‌కు వాణిజ్యం లేదని జహ్రా వెల్లడించారు.

## ప్రపంచాన్ని వణికిస్తున్న ఎంపాక్స్..

అగ్రనేత న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎంపాక్స్ కేసులు పెరుగుతున్నాయి. దీంతో ఆరోగ్య నిపుణులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. మధ్య, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో జూనోటిక్ వైరల్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కాంగో సోకిన వారి సంఖ్య ఇటీవల భారీగా పెరిగింది. కాంగో ఇప్పటి వరకు 18వేల మందికిపైగా కేసులు రికార్డయ్యాయి. కోల్పోయినట్లు ప్రకటించారు. విస్తరిస్తున్న వైరస్ మధ్య అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వైరస్ ప్రధానంగా దగ్గరగా ఉండడం, రోగులు వాడిన దుస్తులు వాడడం వల్ల కాంగోతో సహా అనేక దేశాల్లో కొత్త ఎంపాక్స్ స్ట్రెయిన్‌పై ఊహించినదానికంటే చాలా వేగంగా వ్యాప్తి చెందుతుందని, పేర్కొన్నారు. అయితే, వైరస్‌ను సరిగ్గా ట్రాక్ చేసేందుకు వ్యాప్తి చెందుతున్న మార్గాలు వంటి ఎన్నో తెలియని విషయాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం



దేశంలో ఎంపాక్స్ కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వైరస్ ఆరోగ్యశాఖ మంత్రి రోజర్ కంబా ప్రకటన ప్రకారం.. ఇందులో కనీసం 610 మంది ప్రాణాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్ ప్రజలంతా లైంగిక సంబంధాలు, వైరస్ సోకిన వ్యక్తులకు వైరస్ సోకుతుందని నిపుణులు సూచించారు. అధ్యయనం చేస్తున్న శాస్త్రవేత్తలు వైరస్ రూపంలోనూ మార్పులు కనిపిస్తున్నాయని అనువైన సౌకర్యాలు లేకపోవడం, వైరస్ తీవ్రత, ఉన్నాయని.. వీటన్నింటిపై మరోసారం అధ్యయనం చేశారు. ఎంపాక్స్ విజృంభణ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండోసారి హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. ఆ తర్వాత ఎంపాక్స్ కొత్త స్ట్రెయిన్, క్లాడ్ ఐబీ గుర్తించారు. ఇదే కేసుల పెరుగుదలకు దారితీసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

## యాత్రకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరో యాత్రకు సిద్ధమవుతున్నారు. ఘర్షణల నివారణకు యు-వతకు హింస రహిత విధానాలు నేర్పించడం తమ లక్ష్యమని ప్రకటించారు. అన్నట్టు రాహుల్ చేపట్టబోయే యాత్ర పేరు డోజో యాత్ర. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్ర సందర్భంగా చేసిన మార్షల్ ఆర్ట్స్ శిక్షణ వీడియో విడుదల చేశారు. ఇందులో బ్రెజిల్ యుద్ధ విద్య జియు-జిట్సును శిక్షణ ఇస్తూ రాహుల్ గాంధీ కనిపించారు. జియు-జిట్సులో రాహుల్ గాంధీకి బ్లాక్‌బెల్ట్ ఉంది. ధ్యానం, జియు-జిట్సు, ఐకిడో వంటివి సమ్మిళితం చేస్తూ యువ మనస్సుల్లోకి ఈ సున్నితమైన కళను ప్రవేశపెట్టడం తమ లక్ష్యమని ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ వెల్లడించారు

## తెలంగాణలో ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు..



### ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

అగ్రనేత న్యూస్ : తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. తూర్పు మధ్య బంగాళాఖాతం, ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని.. పైకి వెళ్లేకొలది దక్షిణం వైపు వంగి ఉందని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ అల్పపీడనం రెండురోజులు పశ్చిమ, వాయువ్యం దిశగా ప్రయాణిస్తూ దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాలకు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు ఖమ్మం, కొత్తూగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. ఇక శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## త్వరలోనే సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ ఫలితాలు.



న్యూఢిల్లీ, ఆగస్టు 29: జాయింట్ సీఎస్ఐఆర్ యూజీసీ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) జూన్–2024 ఫలితాలు త్వరలో విడుదల కానున్నాయి. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఫలితాల ప్రకటనకు ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే ప్రిలిమినరీ కీ వెల్లడించిన ఎన్టీయే.. దీనిపై అభ్యంతరాలు స్వీకరించింది. దేశవ్యాప్తంగా 187 నగరాల్లో 348 కేంద్రాల్లో జులై 25, 26, 27 తేదీల్లో పరీక్షలు నిర్వహించింది. తొలిసారి ఈ పరీక్షలు ఆన్‌లైన్‌లో సీబీటీ పద్ధతిలో జరిగాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 2,25,335 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. సైన్స్ కోర్సుల్లో విశ్వవిద్యాలయ స్థాయిలో అధ్యయనాలు ప్రోత్సహించేందుకు నిర్వహించే పరీక్ష- సీఎస్ఐఆర్ యూజీసీ నెట్. ఈ పరీక్ష ద్వారా జేఆర్ఎఫ్ అర్హత పొందితే సీఎస్ఐఆర్ పరిధిలోని రిసెర్చ్ సెంటర్లలో, విశ్వవిద్యాలయాల్లో పీహెచ్‌డీకి దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే విశ్వవిద్యాలయాలు లేదా డిగ్రీ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపిక కావచ్చు. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్)–2025 పరీక్షకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం దేశంలోని ప్రముఖ ఐఐటీలు, ఇతర సంస్థల్లో ఎంటెక్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే 'గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్)–2025' పరీక్షలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1, 2, 15, 16 తేదీల్లో గేట్ పరీక్ష ఆన్‌లైన్ విధానంలో జరగనుంది. ఈసారి పరీక్షల నిర్వహణ బాధ్యత ఐఐటీ రూర్కీ చేపట్టింది. వెబ్‌సైట్‌తో పాటు దరఖాస్తు తేదీలను తాజాగా అందుబాటులోకి తెచ్చింది. మొత్తం 30 సబ్జెక్టుల్లో పరీక్షలు జరుగుతాయి. గేట్ స్కోర్‌ను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు సైతం పరిగణనలోకి తీసుకుంటారు. బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న వారితోపాటు చివరి సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థులూ (బీఏ, బీకాం, బీఎస్‌సీ) కూడా పోటీపడవచ్చు. గేట్ స్కోర్ ద్వారా ఎంటెక్‌లో చేరితే నెలకు రూ. 12,400ల చొప్పున స్కాలర్‌షిప్ అందజేస్తారు. ఐఐటీలు గేట్ స్కోర్‌తో నేరుగా పీహెచ్‌డీలో కూడా ప్రవేశాలు ఇస్తున్నాయి. దరఖాస్తు ప్రక్రియ ఆగస్టు 24 నుంచి ప్రారంభంకాగా.. సెప్టెంబర్ 26 తేదీతో ముగుస్తుంది. ఆలస్య రుసుముతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్/ దరఖాస్తు ప్రక్రియ ముగింపు తేదీ అక్టోబర్ 7, 2024. ఇంజినీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్‌లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు.

# ఉప్పల్ భగాయత్ లో అక్రమ నిర్మాణం కూల్చివేత




ఉప్పల్, ఆగస్టు 29 ( అగ్రనేత ): ఉప్పల్ భగాయత్ లో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్ ను ఉప్పల్ డిప్యూటీ ఆంజనేయులు ఆదేశాల మేరకు గురువారం టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. టౌన్ ప్లానింగ్ ఏసీపి వెంకటరమణ, టి పి ఎస్ సురేష్ ల నేతృత్వంలో ఉప్పల్ భగాయత్ ప్లాట్ నెంబర్ 835 లో అక్రమంగా నిర్మిస్తున్న షడ్ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఇంటి నిర్మాణదారులు, ప్రజలు జిహెచ్ఎంసి నుండి అనుమతులు తీసుకొని ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని హెచ్చరించారు. ఉప్పల్ భగాయత్ లో అక్రమ నిర్మాణాలను గుర్తించామని వారికి నోటీసులు అందజేశామని తెలిపారు. ఇల్లు నిర్మాణం అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను నేరుగా కలవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది రాజు, సునీల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భారీ బందోబస్తు

**-నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు: సీపీ సుధీర్ బాబు**
**-వివిధ విభాగాల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో రాచకొండ సీపీ సమన్వయ సమావేశం**




ఉప్పల్, ఆగస్టు 29( అగ్రనేత ): త్వరలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. హాజరైన వారితో చర్చించి క్షేత్ర స్థాయిలో గణేశ్ ఉత్సవ నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాల ఏర్పాటు మరియు నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరిగేలా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని పోలీసు శాఖ కృషి చేస్తోందని, కమిటీల నిర్వాహకులు కూడా సహకరించాలని తెలిపారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను భక్తులు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. మండపాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని సూచించారు. ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని, గణేష్ మండపంలో రోజంతా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, రాత్రి సమయంలో కనీసం ముగ్గురు ఉండేలా చూసుకోవాలని మరియు, భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేసేలా నిర్వహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక ప్రాతిపదికన అయినా ఉత్సవాలు ముగిసే వరకు సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు.

సమీపంలో ఉన్న చెరువు లేదా కుంటల లోతును బట్టి విగ్రహాల ఎత్తును నిర్ణయించి ఏర్పాటు చేయాలని సూచించారు. గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన




రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరమైన మేరకు అన్ని శాఖల అధికారుల ఫోన్ నంబర్లతో కూడిన బుక్ లెట్లను త్వరలోనే గణేశ్ ఉత్సవ నిర్వాహకులకు అందిస్తామని పేర్కొన్నారు. వీరందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నిమజ్జన నీటికుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లు, బారికేడ్లను, మంచినీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ , ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ , డిసిపి ఎస్ బి కరుణాకర్, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఎల్ బి నగర్ మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, పలువురు ఏసిపిలు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ డివిజన్ లో బిజెపి డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

చిలుకానగర్, ఆగస్టు 29( అగ్రనేత ): ఉప్పల్ నియోజకవర్గం 7వ డివిజన్ చిల్కానగర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోనె శ్రీకాంత్



ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కోకన్వీనర్ యంజాల పద్మయ్య పాల్గొని కార్యకర్తలకు సభ్యత్వ నమోదుకు ప్రకియ గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. ప్రతి బూత్ లో 250 సభ్యత్వాలు చేయాలని డివిజన్ లో 10,000 వేల సభ్యత్వాలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ అన్నారు. అందుకోసం కార్యకర్తలు అందరూ పనిచేయాలని కార్యకర్తలే పార్టీ పునాదులని బిజెపి పార్టీ అభిమానులను పార్టీ సభ్యత్వం అందించి భారతీయ జనతా పార్టీ కుటుంబంలోకి ఆహ్వానించాలని అన్నారు. తెలంగాణలో ప్రజలు బిజెపిని అదిరిస్తూ న్నారని దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం అవినీతి రహిత పాలనకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండుగలా చేయాలని పద్మయ్య అన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, కౌన్సిల్ సభ్యులు సతీష్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు సభ్యత్వ నమోదు ఇంచార్జీలు గోనె అంజయ్య, ప్రవేశ్ సింగ్, పలుగుల యాదగిరి, శామీర్ పేట చంద్రయ్య ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ సీనియర్ నాయకులు వెద్యుల వీరారెడ్డి, అజయ్ గుప్తా, కంచర్ల భరత్ రెడ్డి, భద్ర అశ్వన్, పుప్పాల వేంకటేష్, ఆరగంటి రాజేష్, రామరాజు యాదవ్,దాసరి యాదగిరి,



కావాలి నర్సింహ్మా, గుర్రాల మల్లేష్, కృష్ణ ముదిరాజ్, వాసు, రామచందర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య, ప్రధాన కార్యదర్శులు ప్రభావతి, మమత యువమోర్చ నాయకులు తెలంగాణ సంపత్, సోనీ, రాచకొండ శివకుమార్, కృష్ణ రెడ్డి, పెరుమాళ్ శివ కుమార్, రేషం మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్రో ప్రయాణికులకు పార్కింగ్ సౌకర్యాన్ని ఉచితంగా కల్పించాలి: యువజన సంఘాల డిమాండ్




ఉప్పల్, ఆగస్టు 29( అగ్రనేత ): మెట్రో రైల్ ప్రయాణికుల నుండి పార్కింగ్ చార్జీలు వసూళ్ళను మెట్రో సంస్థ, ఎల్ అండ్ టి సంస్థలు తక్షణమే ఉపసంహరించుకోవాలని,మెట్రో ప్రయాణికులకు పార్కింగ్ సౌకర్యాన్ని ఉచితంగా కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ లు డిమాండ్ చేశారు. గురువారం యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉప్పల్- నాగోల్ మెట్రో స్టేషన్ పార్కింగ్ వద్ద ప్రయాణికులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రో సంస్థదే అని వారు అన్నారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ చార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు. ప్రయాణికుడు అప్పటికే వందల రూపాయలు చార్జీలు మెట్రో ట్రైన్ కి చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో వసూలు చేయడం, అది కూడా రవాణా చార్జీలతో సమానంగా, అధిక మొత్తంలో వసూలు చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. అందులో భాగంగానే ఆగస్టు 30 న మియాపూర్ మెట్రో స్టేషన్ పార్కింగ్ వద్ద ప్రయాణికులచే సంతకాల సేకరణ చేస్తామని, అనంతరం మెట్రో ఎం.డి కి వినతి పత్రం ఇచ్చి, సమస్యను వివరిస్తామన్నారు. అయినా వసూళ్లపై వెనక్కి తగ్గక పోతే.. సెప్టెంబర్ 1న చలో నాగోల్ మెట్రో స్టేషన్ పిలుపునిచ్చి ఆందోళన చేస్తామని వాళ్లు తెలిపారు. ఇకనైనా మెట్రో సంస్థ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలని వాళ్లు కోరారు. ఈ కార్యక్రమంలో టి.సత్య ప్రసాద్,శేఖర్, గిరి బాబు,రాజ్ కుమార్, రవి, మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్ (ఏ.ఐ.వై.ఎఫ్), ఎం. రవి కుమార్, బి. ఎస్ కృష్ణ, మనోహర్ (పి.వై.ఎల్), జావిద్, రవి, వెంకన్న (డి.వై.ఎఫ్.ఐ), నాయకులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులు ప్రారంభం



చిలుకా నగర్, ఆగస్టు 29( అగ్రనేత ): చిల్కానగర్ శివాలయం ప్రాంగణంలో చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయంలో పున్నరునిర్మాణం చేయుటకు శ్రీ క్రోధి నామ సంవత్సర శ్రావణ బ. ద్వాదశి ఈ నెల 30- శుక్రవారం ఉదయం 11.30 నిమిషాలకు పునర్వసు నక్షత్రయుక్త తుల లగ్న పుష్కరాంశ మూహూర్తమునందు ఆలయ పున్నరునిర్మాణము పనులకు శంకుస్థాపన చేయాలని ఆలయ కమిటీ తీర్మానించింది. భక్తులు చిలుక నగర్ పుర ప్రముఖులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆలయ పునర్నిర్మాణ పనులకు సంబంధించి ఈనెల 26వ తేదీ పుర ప్రముఖులు హాజరై ఈమెరకు తీర్మానించారు. ఇందుకు సంబంధించి ఆలయ నమూనాను సమావేశంలో భక్తులకు వివరించారు. ప్రదర్శించారు. పూల నిర్మాణ పనులకు ప్రతి ఒక్కరూ చేయూతనించాలని ఆలయ కమిటీ కోరింది. చిల్కానగర్ శివాలయం పున్నరునిర్మాణం కోసం చేసే శంకుస్థాపన కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.



# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కాప్రా కన్వీనర్ గా రేగళ్ళ సతీష్ రెడ్డి

**– రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన రేగళ్ల సతీష్ రెడ్డి**



హైదరాబాద్, ఆగస్టు 29 (అగ్రనేత ): భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి కాప్రా డివిజన్ సమావేశం నిర్వహించి నూతన డివిజన్ కన్వీనర్ గా రేగళ్ల సతీష్ రెడ్డి ని ఏకగ్రీవంగా నియమిచడం జరిగింది.



ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ చల్ల ప్రభాకర్ విచ్చేసి గణేష్ ఉత్సవ సమితి సభ్యులందరికి సమక్షంలో నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ సమితి సీనియర్ సభ్యులు మర్రి మోహన్ రెడ్డి , రాఘవ రెడ్డి,కమల్ పంత్,మల్లరెడ్డి,కొప్పుల కుమార్, అమిత్, ప వన్ , నా గ రా జు గుప్తా,శ్రీకాంత్ గౌడ్, సోమనాథ్, శ్రీకాంత్, రాజు వంశరాజు, జ్ఞానేశ్వర్,సురేష్ నాయక్ ఉత్సవ సమితి సభ్యులు వెంకటరెడ్డి, జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగళ్ళ సతీష్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి కన్వీనర్ పదవి ఇచ్చినందుకు భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి సభ్యులకు మరియు హిందూ బంధువులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.




# వి ఎస్ యూ లో జాతీయ క్రీడా దినోత్సవం

నెల్లూరు, అగ్రనేత:విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో క్రీడా దినోత్సవం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సంద ర్భంగా ఆయన




చిత్రపటానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు మరియు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి మాట్లాడుతూ1905 ఆగస్టు 29న ధ్యాన్‌చంద్ జన్మించారని హాకీ ఆటలు మెరుపువేగంతో గోల్స్ చేయగల మాంత్రికుడిగా ఆయన క్రీడా చరిత్రలో సుస్థిర స్థానం సాధించారు. మైదానంలో పాదరసంలా కదిలిపోతూ బంతిని పూర్తిగా తన నియంత్రణలో ఉంచుకోవడంలో ఆయనకు ఎవరూ సాటిరారని తెలిపారు. 1928 ఆమ్‌స్టర్‌డామ్,1932 లాస్ ఏంజిలెస్,1936 బెర్లిన్ ఒలింపిక్ గేమ్స్‌లో భారత్‌కు బంగారు పతకాలు అందించిన ఘనత మేజర్ ధ్యాన్‌చంద్‌కే దక్కింది. ధ్యాన్‌చంద్ నేతృత్వంలో భారత పు-




రుషుల హాకీ జట్టు మూడు సార్లు ప్రతిష్టాత్మక ఒలింపిక్స్ పతకాలు గెలిచారు. స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి గారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎం.హనుమారెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేంద్ర హిల్స్ లో ప్రజలకు త్రాగునీరు అందించడానికి కేటాయించిన స్థలాన్ని ఆక్రమించడానికి వచ్చిన భూకబ్జాదారులను తరిమికొట్టిన టీఆర్ఎస్ నాయకులు

అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి : ప్రజలకు నీటిని అందించడానికి



కేటాయించిన స్థలాన్ని కొందరు భూకబేదారులు గురువారం సుమారు 3500 గజాల స్థలాల స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించిన భూకబేదాలను బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. మహేంద్ర హిల్స్ లో మల్కాజ్గిరి మండలానికి చెందిన సర్వే నంబర్ 844/ 1 గతంలో ప్రభుత్వ స్థలాన్ని మల్కాజ్గిరి ప్రజలకు త్రాగునీరు అందించడానికి 3500 గజాల స్థలాన్ని ట్యాంక్ నిర్మాణం కోసం కేటాయించారు. ఆ స్థలాన్ని స్థలం తమ దాంతో తప్పుడు పత్రాలను సృష్టించి కొంతమంది భూకబ్జాదారులు గురువారం స్థలం దగ్గరికి వచ్చి జెసిబి ల సహా-యంతో చదును చేయడానికి వచ్చారు. విషయం తెలుసుకున్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు లతో కలిసి రాము యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని భూకబ్జాదాలను అడ్డుకున్నారు. గతంలో ఈ స్థలం ప్రభుత్వం మల్కాజ్గిరి ప్రజలకు నీటినందించడానికి ట్యాంక్ నిర్మాణం కోసం జలమండలికి కేటాయించిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో స్థలం మల్కాజిగిరి ప్రజలకు నీటిని అందించడానికి ఉపయోగపడేదేనని తెలిపారు. భూ కబ్జాదారులకు ఎవ్వరు వత్తాసు పలికిన సహించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రతినెల జీతం కేటాయించాలి సయ్యద్ జమీరుద్దీన్ డిమాండ్

**మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు 10 లక్షల రూపా-యలు ఆర్థిక సాయం మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి**

**డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించాలి జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జమీరుద్దీన్ డిమాండ్**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల జీతం చెల్లించాలి తెలంగాణ ఉద్యమం సమయంలో కీలకపాత్ర పోషించి తను ప్రాణాలను కూడా లెక్కపెట్టకుండా ఎన్నో త్యాగాలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సమయంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి జర్నలిస్టులకు ఎలాంటి వేతనం ఉండకపోవడంతో తన జీవన ఉపాధి గడపడానికి ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్న జర్నలిస్టులు ఎలాంటి ఆధారాలు లేకుండా జర్నలిస్టు ఉండి ఎలాంటి వేతనం రాకుండా ఎంతోమంది జర్నలిస్టులు ఆత్మహత్యలు చేసుకున్న దృశ్యాలు కూడా ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం వాళ్లందర్నీ గుర్తించి వాళ్ళ కుటుంబాలను 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి ఆదుకోవాలని మరియు తెలంగాణ రాష్ట్రంలో గత రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేరుతో అనేకమంది జర్నలిస్టులకు మోసం జరిగింది కాబట్టి ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం దాని పై ఆలోచించి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి ప్రతి ఒక్క పథకంలో జర్నలిస్టులకు కూడా ప్రత్యేక స్థానం కేటాయించాలి ప్రతి పథకంలో జర్నలిస్టులకు కూడా లబ్ధిదారులుగా ప్రకటించాలి మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ఐదు రోజుల లోపు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి అని డిమాండ్ చేశారు రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి కుటుంబ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. యా-జమాన్యాల నుండి జీతభత్యాలు లేకపోయినా, సమాజ హితమే లక్ష్యంగా అనేకమంది జర్నలిజం వృత్తిపట్ల ఆకర్షితులై, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగుతున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలోనూ 200 మందికి పైగా జర్నలిస్టులు



ఆర్థిక పరిస్థితులు, అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు.. తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.. సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీలకు సమాంతరంగా, జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చి, దానికి తగినన్ని నిధులు కేటాయించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ బ్యూరోక్రాట్ల చేతుల్లో, మీడియా అకాడమీ ఒక సంఘానికి నేతృత్వంవహిస్తున్న నేత కనుసన్నల్లో నడుస్తుండడం వల్ల, యావత్ తెలంగాణ జర్నలిస్టు సమాజానికి ఈ వ్యవస్థల పట్ల సంపూర్ణ విశ్వాసం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడుతున్న అన్ని సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ తెలంగాణ జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను ప్రభుత్వం రూపొందించాలని, ఇందుకుగాను అని సంఘాల నేతలతో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న విధంగా తెలంగాణలో జర్నలిస్టుల పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఆరోగ్య భీమా పథకం రూపొందించాలని, రాష్ట్రంలో పత్రిక యాజమాన్యాలకు జారీ చేస్తున్న ప్రకటనలు నుండి ప్రభుత్వం కొంత మొత్తాన్ని రికవరీ చేసి దానిని జర్నలిస్టుల సంక్షేమం కోసం వేయించాలని అన్నారు

# ఘనంగా సీ.ఎన్.సీ.గ్రూపు 12వ వార్షికోత్సవ వేడుకలు







ఎల్బీనగర్ ఆగస్టు 29, అగ్రనేత న్యూస్: సీ.ఎన్.సీ.గ్రూపు 12వ వార్షికోత్సవ వేడుకలను హైదరాబాద్ హైటెక్స్ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనసభాధిపతి గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ ఆపరేటర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీవీ5 ఛానల్ చైర్మన్ బీఆర్.నాయుడు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు: రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి : వివిధ విభాగాల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో రాచకొండ సీపీ సమన్వయ సమావేశం త్వరలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ శ్రీ సుధీర్ బాబు, ఐపీఎస్., భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. హాజరైన వారితో చర్చించి క్షేత్ర స్థాయిలో గణేశ్ ఉత్సవ నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ గారు మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాల ఏర్పాటు మరియు నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరిగేలా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని పోలీసు శాఖ కృషి చేస్తోందని, కమిటీల నిర్వాహకులు కూడా సహకరించాలని తెలిపారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను భక్తులు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. మండపాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని సూచించారు. ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని, గణేష్ మండపంలో రోజంతా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, రాత్రి సమ-యంలో కనీసం ముగ్గురు ఉండేలా చూసుకోవాలని మరియు, భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేసేలా నిర్వహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక ప్రాతిపదికన అయినా ఉత్సవాలు ముగిసే వరకు సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. సమీపంలో ఉన్న చెరువు లేదా కుంటల లోతును బట్టి విగ్రహాల ఎత్తును నిర్ణయించి



ఏర్పాటు చేయాలని సూచించారు. గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరమైన మేరకు అన్ని శాఖల అధికారుల ఫోన్ నంబర్లతో కూడిన బుక్ లెట్లను త్వరలోనే గణేశ్ ఉత్సవ నిర్వాహకులకు అందిస్తామని పేర్కొన్నారు. వీరందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నిమజ్జన నీటికుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవ-సరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లు, బారికేడ్లను, మంచినీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఐఏఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి ఎస్ బి కరుణాకర్, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఎల్ బి నగర్ మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, పలువురు ఏసిపిలు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంతి హై స్కూల్లో జాతీయ క్రీడ దినోత్సవం

ఆర్మూర్ ఆగస్టు 29 అగ్రనేత ప్రతినిధి లిక్కీ శ్రావణ్ : ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని కాంతి హై స్కూల్లో మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా క్రీడా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా క్రీడా పోటీలను నిర్వహించారు. వివిధ క్రీడల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తర్వాత ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారికి శ్రద్ధాంజలి ఘటించి వారి యొక్క అడుగుజాడల్లో నడిచి దేశం గర్వించే పౌరులుగా ఎదగాలని విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి తెలపడం జరిగింది. డైరెక్టర్ శశాంక్ రెడ్డి అన్ని క్రీడా విభాగాల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించి ఒలంపిక్ స్థాయిలో రాణించాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు



పాల్గొనడం జరిగింది.

# కాంతి హైస్కూల్ లో జాతీయ తెలుగు భాష దినోత్సవ వేడుకలు

ఆర్మూర్ ఆగస్టు 29 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్: ఆర్మూర్ మున్సిపల్ పెర్కిట్ గ్రామంలోని కాంతి హైస్కూల్లో జాతీయ తెలుగు భాషా మరియు క్రీడా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కరెస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి గ్రాంథిక భాషను వ్యవహారిక భాషలోనికి మార్చడానికి చేసిన కృషికి గౌరవం కల్పిస్తూ ఆయన జన్మదిన తెలుగు భాష దినోత్సవం గా జరుపుకోవాలని అనేది జరుగుతుంది. మరియు ధ్యాన్ చంద్ స్పోర్ట్స్ లో చూపిన ప్రతిభకు గాను ఆయన పుట్టినరోజును స్పోర్ట్స్ డే గా జరుపుకుంటున్నామని, సాధ్యమైనంత మట్టుకు తెలుగులోనే మాట్లాడుతూ మన తెలుగు భాష గౌరవాన్ని పెంపొందించాలని తెలియజేశారు. ఇప్పుడున్నటువంటి సమాజంలో ఉద్యోగ అవకాశాల కోసం మనం ఆంగ్ల భాష వైపు పరుగులు పెడుతున్నామని మన భాషను మర్చిపోతున్నామని తెలిపారు. ఏదేమైనప్పటికీని మన భాష గౌరవాన్ని మనం కాపాడుకోవాలని తెలిపారు ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,



పాటల పోటీలు, పద్యాల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశాంక్ సార్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

# లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి



జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో కోహీర్ మండలంలోని పిచేర్యాగడి గ్రామం,మరియు తాండకు చెందిన లబ్ధిదారులుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్,చెక్కులను కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగా రెడ్డి,ఎస్టీ కోహీర్ మండల అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్,పిచేర్యాగడి మాజీ సర్పంచ్,పార్టీ అధ్యక్షులు విరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు మేఘునాథ్,వాగుల చంద్రశేఖర్,చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్బంగా లబ్ధిదారులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆడపిల్ల పెళ్లికీ రూ.100116/- రూపాయలు మాకు చేయూతగా ఇస్తునందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా,స్థానిక ఎంపీ సురేష్ షెట్కార్,జహీరాబాద్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జి డాక్టర్ ఎ.చంద్రశేఖర్,లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు జహీరోద్దీన్, అనంతరాం,రాథోడ్ సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఎస్ఎస్ఎమ్ నిజామాబాద్ అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి జన్మదిన వేడుక

ఆర్మూర్ ఆగస్టు 29, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్: పిఎస్ఎస్ఎమ్



నిజామాబాద్ అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ లో మరియు పిఎస్ఎస్ఎమ్ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ పిరమిడ్ మాస్టర్ , విశ్రాంత జిల్లా పంచాయతీ అధికారి బొడ్డు దయానంద్ మాట్లాడుతూ సాయి కృష్ణారెడ్డి పిఎస్ఎస్ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నిజామాబాద్ జిల్లాలో ధ్యానం శాకాహార విశిష్టత విస్తృతంగా ప్రచారం చేస్తూ గ్రామ గ్రామాలలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ పిరమిడ్ సొసైటీని ముందుకు తీసుకెళ్తున్నరన్నారు. ఈ సందర్భంలో ధ్యానులందరూ ఘనంగా సన్మానించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ఎమ్ సొసైటీ బాధ్యులు మామిడి లక్ష్మారెడ్డి, చిదుర రాజు, పెంబర్తి నారాయణ, రాజారామ్, సాయినాథ్, శరత్చంద్ర, నాగంపేట శ్రీనివాస్ ఇస్సపల్లి ఉమ్మడి చిన్నయ్య ధ్యాన బంధువులు అందరూ పాల్గొన్నారు.

# తారా కళాశాలలో జిల్లాస్థాయి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం

సదాశివపేట అగ్రనేత న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్




ఆధ్వర్యంలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారంతో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు జిల్లా స్థాయి రెడ్ రిబ్బన క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. జిల్లాస్థాయిలో డిగ్రీ విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించుటకు జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమాన్ని కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల సహకారముతో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ సెల్ నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రభుత్వ కళాశాల జైరాబాద్, ఆచార్య డిగ్రీ కళాశాల జైరాబాద్ తో పాటు సదాశివపేట, పటాన్చెరువు డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానికంగా ఉన్నటువంటి డిగ్రీ మహిళా కళాశాల, తారా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 200 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డేనియల్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అయితే ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని, నివారణ మాత్రమే మార్గమని తెలిపినారు. ఎయిడ్స్ వ్యాధి అసంఘీక లైంగిక కార్యకలాపాల ద్వారా, కలుషిత రక్తాన్ని వాడటం ద్వారా, తల్లి నుండి బిడ్డకు వస్తుందని ఇది అంటువ్యాధి కాదని కావున యువత అసాంఘిక కార్యకలాపాలకు



దూరంగా ఉండాలని తెలిపినారు. తెలంగాణలో ఎయిడ్స్ వ్యాధి అధికంగా ఉన్న రోగుల్లో సంగారెడ్డి జిల్లా ఒకటని ఈ మహమ్మారి ఎక్కువగా 18 నుండి 28 సంవత్సరాలలోపు యువతలో వ్యాపించి ఉందని ఈ విషయములో యువత జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత య-ువతదని రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వము ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేయడం చాలా అభినందనీయమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో %ఖాజ% కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ్యకుమార్ డాక్టర్ జోష్ణవివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ అధికారులు కరుణ కుమారి డాక్టర్ వెంకటేశం డాక్టర్ ప్రభావతి ఎస్. రాములు, ఎండి ముజఫర్ అలీ, కే. నందు గౌడ్ ఏ. నికిత హెూప్స్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భవాని జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా 12 జాతీయ క్రీడా దినోత్సవం



సదాశివపేట అగ్రనేత న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 12వ జాతీయ క్రీడా దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు, ముందుగా అర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి క్రీడాజ్యోతి తో అంబేద్కర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ క్రీడామైదానంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ద్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి దేశానికి ద్యాన్ చంద్ చేసిన సేవలను కొనియాడారు, భారతదేశానికి మూడు ఒలంపిక్ పథకాలను హాకీ గేమ్ ద్వారా సాధించిన మొట్టమొదటి వ్యక్తి అని క్రీడా ప్రపంచంలోనే గొప్ప చిరస్మరణీయుడని సంగారెడ్డి పట్టణంలో ధ్యాన్ చాంద్ విగ్రహానికి పెట్టాలని అదేవిధంగా ధ్యాన్ చంద్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో ప్రతిభ క నపరిచిన విద్యార్థులను శాలువాతో మేంమోటో తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ, డి ఈ ఓ వెంకటేశ్వర్లు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జగదీష్ జిల్లా యువజన శాఖ అధికారి కాసిం బేగ్ సూపరింటెంట్ జావిద్ అధిక సంఖ్యలో పిఈటిలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్

శంకర్పల్లి అగ్రనేత న్యూస్:సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్, డాక్టర్ రేవతి రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ, చికెన్ గున్యా పట్ల అప్రమత్తంగా ఉండి జ్వరం ఉన్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావాలన్నారు. వర్షాకాలంలో ఇంటి పరిసర ప్రాంతాలలో మురికి గుంటలు ఉన్నట్లయితే దోమలు పెరిగి డెంగ్యూ చికెన్ గున్యా బారిన పడుతారని అన్నారు. ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి గుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చి వొడపోసిన నీటిని మాత్రమే త్రాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలు భుజించాలని, దీనివలన కొంతవరకు వ్యాధులను అరికట్టవచ్చు అన్నారు. సీఐ హబీబుల్లాఖాన్ మాట్లాడుతూ రాబోయే గణేష్ ఉత్సవాలలో



ఎటువంటి అనుచిత సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేందర్, ఎస్సై సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.


# ఓకే బూతులు కుటుంబ సభ్యులకు ఓటు హక్కు ఉండేలా చూడాలి.

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా



చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను నూరు శాతం పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఓటరు మెర్జింగ్, ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అబ్యంతరాలు, పిర్యాదులు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో 20 మండలాల పరిధిలో 493 గ్రామ పంచాయతిల పరిధిలో 4232 వార్డులున్నట్లు తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉన్నదని, అందువల్ల గ్రామ పంచాయతీ వార్డులు వారిగా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. టి.ఈ. పోల్ సాఫ్ట్ వేర్ నందు ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నదని, జిల్లాలో ఇప్పటి వరకు 50 శాతం వరకు ఓటరు జాభితా మెర్జింగ్ పూర్తి చేశామని, మిగిలిన 50 శాతం రానున్న రెండు రోజుల్లోపూర్తి చేస్తామని అన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని, ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లాలో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 21 వ తేదీన వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు




పటాన్చెరు, అగ్రనేత : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలో ఆక్రమణకు గురవుతున్న చెరువులు, కుంటలను కాపాడాలని కోరుతూ హైడ్రా కార్యాలయం బుద్ధభవన్ లో గురువారం సంబంధిత అధికారులకు సంగారెడ్డి జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువులు, కుంటలను కాపాడండి అంటూ హైడ్రా అధికారులకు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా కందిలోని బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదించిన 12 స్మార్ట్ సిటీలో జైరాబాద్ స్థానం కల్పించడం సంతోషకరమన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఈ ప్రాంత అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆమె తెలిపారు. 12 స్మార్ట్ సిటీలలో తెలంగాణ రాష్ట్రంలో జహీరాబాద్ స్మార్ట్ సిటీ కేటాయించడం గర్వకారణం అని ఆమె తెలిపారు. జహీరాబాద్ ప్రాంతం గతంలో చూసినట్లయితే ప్రాంతంగా ఉండేది కాబట్టి ప్రస-్తుతం బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉన్నందున పరిశ్రమలు రావడం మూలంగా జహీరాబాద్ ను స్మార్ట్ సిటీగా ఆమోదించడం అభినందనీయమని ఆమె సమావేశంలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్ స్మార్ట్ సిటీకి కేటాయింపు ఊహించని



మల్పని ఆమె సంగారెడ్డి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వల్ల సంగారెడ్డి జిల్లాకు ఉద్యోగాలు గాని పరిశ్రమలు గాని ఎక్కువ వస్తున్నాయని అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి. అనంతరావు, కులకర్ణి పాల్గొన్నారు.

# క్రీడలో విద్యార్థులను ప్రోత్సహించాలి

**బి.ఆర్. యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి**

అగ్రనేత సిద్దిపేట జిల్లా బ్యూరో: సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ




పరిధిలోని చెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ద్యాన్ చంద్ జయంతి పురస్కరించుకొని ఈరోజు క్రీడా దినోత్సవం సందర్భంగా రెండో వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి శ్రీ గోనపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి గార్లు విద్యార్థినే విద్యార్థులకు పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించి పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి మెడల్స్ అందజేసిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనెపల్లి సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను యువతను క్రీడల్లో ప్రోత్సహించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో పా-ఠశాల ప్రధాన అధ్యాపకులు శ్రీనివాస్ , పాఠశాల ఎస్ఎంసి చైర్మన్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రెసిడెన్షియల్ లో జాతీయ 12వ క్రీడా దినోత్సవాలు

**ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ బుచ్చనాయక్.**

తూప్రాన్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ పరిధిలోని టోల్గేట్ వద్దనున్న తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణంలో వివిధ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు ఎస్ జి ఎఫ్. మండల స్థాయి క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాధ కిషన్ క్రీడలను ప్రారంభించారు. జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ద్వారా క్రీడలను నిర్వహించడం జరిగింది. అనంతరం అధికారులు ఉపాధ్యాయులు సభా వేదిక



పైన ఏర్పాటుచేసిన భారతదేశ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి కీర్తించారు. ఈ వేదిక ద్వారా మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడాకారుడుగా ప్రపంచ ఒలంపిక్స్ లో భారత దేశపు తరపున హాకీని ఆడి అత్యున్నత స్థానంలో నిలబెట్టి గోల్డ్ మెడల్ సాధించిన ఘనత మేజర్ ధ్యాన్ చంద్ కు దక్కుతుందని వారు కొనియాడారు, వాలీబాల్ క్రీడను జిల్లా విద్యా అధికారులు ఆడి అలరించారు, అనంతరం వాలీబాల్ కోర్టులో రెండు పాఠశాలల టీంల క్రీడాకారులు తలపడ్డారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధ కిషన్, ప్రాజెక్టు మేనేజర్ జిఎంఆర్ హైవే జె. వెంకట రమణ, ఎంఈఓ కె. బుచ్చనాయక్, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ మురళి, పాఠశాల క్రీడా సమాఖ్య, మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగాల రమేష్, లక్ష్మణ్ రావు, మేనేజర్ జిఎంఆర్ హైవే కె. శ్రీనివాస్, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్, జిఎంఆర్. వరలక్ష్మి ఫౌండేషన్, సత్యం, ప్రధానోపాధ్యాయులు, జి.ప.ఉ.పా. ఇస్లాంపూర్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్వేత, సరోజినీ, బాలేశ్వర్, శైలెందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి అంజనేయులు: గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతిని పురస్కరించుకొని గురువారం కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సంపూర్ణ మానసిక వికాసం కేవలం మాతృభాష వల్లనే జరుగుతుందని తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలిపారు. తెలుగు శాఖాధిపతి డాక్టర్ వామనమూర్తి మాట్లాడుతూ వ్యవహారిక భాష అమలుకై గిడుగు రామమూర్తి గారు పడిన తపన వివరించారు. నేటి విద్యార్థులకు బడి పలుకుల భాష కాదని పలుకుబడుల భాష అవసరమని పరిపూర్ణ మానసిక వికాసానికి తెలుగు భాషనే ప్రధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మహేంద్రుల గణపతి, డాక్టర్ మల్లేశం, డాక్టర్ రాజా గౌడ్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ శర్మ, డాక్టర్ అరుంధతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువు చుట్టూ బ్యారికేట్లు పెట్టండి: మేయర్ విజయలక్ష్మి



పటాన్చెరు, అగ్రనేత:సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలోని రాయసముద్రం చెరువును మేయర్ విజయలక్ష్మి గురువారం పరిశీలించారు. రానున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చెరువులో ఉన్న గుర్రపు డెక్క తొలగించాలన్నారు. చెరువు చుట్టూ బ్యారికేడ్లు పెట్టాలని, విద్యుత్ దీపాల అలంకరణ ఎక్కువగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాలనీవాసులతో ఆమె కాసేపు ముచ్చటించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co